మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## వచ్చేవారం నుండి ప్రజావాణి కార్యక్రమం నూతన సమీకృత జిల్లా కార్యాలయంలో...

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 05 ప్రభాతవార్త :** వచ్చే సోమవారం నుండి ప్రజా వాణి కార్యక్రమాన్ని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ఇందుకుగాను అన్ని శాఖల జిల్లా అధికారులు వారివారి కార్యాలయాలను సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. బుధవారం నుండే నూతన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోకి అన్ని కార్యాలయాలను మార్చాలని ఆయన ఆదేశించారు. సోమవారం రెవెన్యూ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కార్యాలయాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోకి రావడం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వచ్చే సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కొత్త కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఆయా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేస్తూ ప్రజలకు మేలు జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. కాగా సోమవారం 47 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, డిఆర్‌డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, జడ్పీ సిఈఓ జ్యోతి, జిల్లా అధికారులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకట్రావు

## టీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల ప్రగతి..

**ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు ప్రగతి వైపు ప్రయాణిస్తున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి నుంచి కల్వకుర్తి నియోజకవర్గంలోని రఘుపతిపేట గ్రామం వరకు రూ.10కోట్లతో చేపట్టనున్న బీటీ డబుల్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశ పురోగాభివృద్ధి సాధ్యమవు తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతే టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గత ప్రభుత్వాల హయంలో గ్రామాల్లో సమస్యలు విలయం తాండవం చేశాయని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



బీటీ డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## జిల్లాస్థాయి కమిటి పరిశీలన మీదటే రిటైర్మెంట్‌కు అనుమతులు:జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 05 ప్రభాతవార్త :** వైద్య కారణాలపై సర్వీస్ నుండి రిటైర్ అయ్యే ఉద్యోగులకు సంబంధించి పూర్తిస్థాయిలో జిల్లాస్థాయి కమిటి పరిశీలించిన మీదటే రిటైర్మెంట్‌కు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. సోమవారం (6) ఉద్యోగులు వైద్య కారణాలపై రిటైర్మెంట్‌తో పాటు, వారసులకు వారసత్వ ఉద్యోగాల నియామకం గురించి దరఖాస్తు చేసుకున్న కేసులను రెవెన్యూ సమావేశ మందిరం వద్ద పరిశీలించారు. ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి అనారోగ్యానికి గల కారణాలు, వారి ప్రస్తుత పరిస్థితి, అన్ని వివరాలను పరిశీలిస్తూ, అందుకు గల కారణాలను పేర్కొంటూ కేసులను జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కమిటి పూర్తిస్థాయిలో ప్రతి కేసును ప్రత్యక్షంగా చూసి పరిశీలించిన తర్వాత ప్రతిపాదించాలని కోరారు. అన్ని రకాలుగా అర్హత ఉన్నవారిని మాత్రమే మెడికల్‌పై రిటైర్మెంట్‌కు అనుమతించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ ఇన్‌వాలిడేషన్ జిల్లా కమిటి సభ్యురాలు డా. అమరావతి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

## రాజ్యాంగ సవరణకు లోబడి..

# నిధుల కేటాయింపు జరగాలి..!




సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు




జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి

- స్థానిక సంస్థల హక్కులను కాలరాయెద్దు..
- జిల్లా పరిషత్ తీర్మానం లేకుండా పల్లె
- దవఖానాలకు జడ్పీ నిధులు ఎలా కేటాయిస్తారు..
- నిబంధనలకు లోబడి పని చేయకపోతే..
  అధికారుల వెంట పడతా: జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి.
- నువ్వు మౌనంగా ఉంటావా..?నేను వెళ్లిపోవాలా..?
- జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డిపై..
  మంత్రి నిరంజన్ రెడ్డి సీరియస్..

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్05 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల హక్కులను కాలరాయొద్దు..జిల్లా పరిషత్ నిధులు తీర్మానాలు లేకుండా పల్లె దవఖానాలకు ఎలా కేటాయిస్తారని వనపర్తి జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రసంగానికి అడ్డుతగిలారు. సోమవారం వనపర్తి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరాయ్యారు. మొదటగా వ్యవసాయ, పశు సంవర్ధక, గ్రామీణ అభివృద్ధి, జిల్లా పంచాయితీ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికను జిల్లా పరిషత్ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రగతి పై చర్చ కొనసాగుతుండగా 15 ఫైనాన్స్ నుండి వనపర్తి జిల్లా పరిషత్ కు రూ.2.20 కోట్ల నిధులు మంజూరు కాగా ఆ నిధులను మెడికల్, హెల్త్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ నుండి ఒక సర్క్యూలర్ ను విడుదల చేస్తూ అందులో వనపర్తి జిల్లాలో 23 పల్లె దవఖానాలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ పనులకు సంబందించి హైదరాబాద్ నుండి ఆ శాఖ ఆధ్వర్యంలో టెండర్లు పిలవడం పై సభలో చర్చ జరిగింది. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె దవఖానాల్లో గుర్తించిన పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మధ్యలో జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ తీర్మానాలు లేకుండా పల్లె దవఖానాలకు నిధులు కేటాయించడం ఎలా అంటూ ప్రశ్నించారు. జిల్లా పరిషత్‌లో చర్చ, తీర్మానాలు లేకుండా హైదరాబాద్ నుండే నిధులు కేటాయింపు జరగడం స్థానిక సంస్థల హక్కులను కాలరాయడమేనని మంత్రి ప్రసంగానికి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి అడ్డుచెప్పారు. 73, 74 రాజ్యాంగ సవరణకు లోబడి జిల్లా పరిషత్ నిధులను కేటాయించాలని ఆయన కోరారు.స్థానిక సంస్థల నుండి ఎన్నికైన ఎంపీపీ, జడ్పీటీసీలు గ్రామాల్లో పర్యటించిన వారి దృష్టిక వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వారు నిధులు కేటాయించుకునే వీలు లేకపోతే ఇక ప్రజాప్రతినిధులకు గ్రామాల్లో ఏమి విలువ ఉంటుందన్నారు. జిల్లా పరిషత్‌లో చర్చించకుండా తీర్మానాలు లేకుండా పనులు చేస్తే అధికారుల వెంట పడతానని జడ్పీ చైర్మెన్ గా కాకుండా సాధారణంగా పౌరునిగానైనా అధికారులను వదిలి పెట్టను అని జడ్పీ చైర్మెన్ పేర్కొనడం సభలో కొద్దిపాటి సభ్యులందరు అయోమయానికి గురయ్యారు. మంత్రి మాట్లాడుతూ నువ్వు మౌనంగా ఉంటావా..నేను వెళ్లిపోవాలా అంటూ జడ్పీ చైర్మెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గందరగోళం సద్దుమనిగింది. అనంతరం మంత్రి మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ శాఖల పనితీరు పై చర్చించారు. అధికారులు సరిగా పని చేయడంలేదని వీపనగండ్ల ఎంపీపీ కమలేశ్వర్ రావు, శ్రీరంగాపూర్ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ సభ దృష్టికి తీసుకురాగా వారి పనితీరుపట్ల మంత్రి మండిపడ్డారు. అనంతరం మంత్రి ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా నాగవరం రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతున్నట్లు చెప్పి వెళ్లి పోయిన వెంటనే జడ్పీ చైర్మెన్ మైకు అందుకొని ఎంపీపీ, జడ్పీటీసీ లపై మౌనంగా ఉండడమేమిటని హక్కులపై ప్రశ్నిస్తే ఏమౌతుందని ఎంపీపీ, జడ్పీటీసీలపై గుస్సా అయ్యారు. సమావేశంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనలు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి:కలెక్టర్



**నారాయణపేట,డిసెంబరు 05 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి మండలాల ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల ఆర్జీలను ఆయన స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి, మయాంక్ మిత్తల్, ఏఓ నర్సింగ్‌రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మట్టికుండ కూలర్‌ను టీ.హాబ్ 2.0లో ప్రదర్శించేందుకు ఆహ్వానం



**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,డిసెంబర్05, ప్రభాతవార్త:** అతి తక్కువ ఖర్చుతో పర్యావరణహితంగా ఉండే కూలర్‌ను అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గణేష్ రూపొందించాడు.గాలికూడా చల్లగా ఉంటుందని, వేసవి తాపాన్ని అధిగమించడానికి దోహదపడేలా రూపొందించిన మట్టి కూలర్‌ను డిసెంబర్ 8,9వ తేదీల్లో హైదరాబాద్ టీహబ్ 2.0లో ప్రదర్శించాలని టీహబ్ ఆహ్వానించిన సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ...

వివరాలు..2లో

### అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రణాళిక...

**- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**అచ్చంపేట, డిసెంబర్05,ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలో పలుఅభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధంచేసేందుకు ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులతో ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.పట్టణంలో మిగిలిపోయిన పనులపై త్వరితగతిన పూర్తిచేసుకునేందుకు నాయకులు,కార్యకర్తలు ముందుకు రావాలని సూచించారు. త్వరలోనే నియోజకవర్గ పర్యటకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నారని, స్థలం ఏర్పాట్లు,అభివృద్ధికార్యక్రమాలపై ముందుకు సాగాలని సూచించారు.

## సాగు రైతుకే పోడు భూములపై హక్కు...

**- రుణమాఫీ సంగతేమిటి.? - ప్రభుత్వ హామీలు నేరవేరెదెన్నడు...**
**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** వందల సంవత్సరాల నుంచి భూమినే నమ్ముకొని సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న అడవి బిడ్డల కడుపు కొట్టి పోడు భూములను ప్రభుత్వం ఆక్రమించుకోవాలని చూస్తూ రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపుమేరకు పోడు భూముల సమస్యల పరిష్కార దిశగా సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన, ధర్నా కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి రైతులకు పెద్ధపీట వేస్తామని ప్రగల్భాలు పలుకడమే తప్ప రైతులకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చి రైతులకు, ప్రజలకు అండగా ఉంటాని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులను గుప్పిట్లో పెట్టుకొని పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులపై లాఠీ చార్జీలు చేయించడమేమిటని వారు ప్రశ్నించారు. దున్నేవాడిదే భూమి అని, దళితులకు మూడు ఎకరాల భూమిని కల్పించి అభివృద్ధి పరుస్తామన్న మాటలు నీటి మూటలుగానే మిగిలినప్పటికి ఆదివాసులపై లాఠీ జులుం చేయించడం ప్రజాస్వామ్యా అని వారు ప్రశ్నించారు. రెండు పర్యాయాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నప్పటికి ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని కాలం గడుస్తున్నప్పటి కూడా రుణమాఫీపై స్పష్టత ఇవ్వకుండా రైతులను ఊగిసలాటలో నెట్టుస్తున్నారని వారు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్య పరుస్తున్నారే తప్ప ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వారు దుయ్యబట్టారు. ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి రైతులను కార్యాలయాల చుట్టు తిరిగేలా చేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప రైతు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికి మాత్రం వీలు లేకుండా ధరణి వెబ్‌సైట్‌ను మార్చారని వారు పేర్కొన్నారు. ధరణితో సంపన్నులకే లాభం చేకూరుతుంది కానీ సన్న, చిన్న కారు రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 100ల ఎకరాలు ఉన్న గుత్తేదారులకు మాత్రం ధరణితో అధిక లాభం ఉంటే...2,3 ఎకరాలు

వివరాలు..2లో

## సేంద్రీయ ఎరువులను ఉపయోగించి భూసారాన్ని పెంచాలి..



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి, కలెక్టర్



మాట్లాడుతున్న మంత్రి

**భూసార పరీక్షలలో డీ-గ్రేడ్ వస్తే పంటలు పండడం కష్టం..**
**రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం నానాటి తగ్గింపోతుంది..**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**




మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 05 ప్రభాతవార్త:** రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించి భూసారాన్ని పెంచాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. సోమవారం ప్రపంచ మృతిక(నేల) దినోత్సవం సందర్భంగా నాగవరం గ్రామ పంచాయితీలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయశాక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూసారాన్ని పెంచడానికి రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలు సాగు చేయాలని ఆయన అన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారాన్ని పెంచడానికి రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలు సాగు చేయాలని ఆయన సూచించారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూసారం నానాటికి తగ్గిపోతున్నదని, 100ఏళ్ల క్రితం క్రమిసంహారక మందుల వాడకం తక్కువగా ఉండేవని ఆయన తెలిపారు. భూసార పరీక్షలలో డీ-గ్రేడ్ వస్తే పంటలు పండడం కష్టమని ఆయన అన్నారు. 1965 సంవత్సరంలో గోధుమ పంట వచ్చిందని, 142కోట్ల జనాభాను, భూ మాతను మనం రక్షించుకోవాలని ఆయన అన్నారు. భూమికి ఎంత యూరియా అవసరమో అంతే వాడాలని, మోతాదుకు మించి వాడరాదని ఆయన సూచించారు. వనపర్తి జిల్లాలో వరి, వేరుశనగ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాకు వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం వల్ల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి తెలిపారు. అనంతరం రైతులకు డ్రం సీడర్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష మాట్లాడుతూ భూసారాన్ని పెంచాలని, సేంద్రియ ఎరువులు వాడాలని ఆమె అన్నారు. ఎక్కువగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని ఆమె అన్నారు. యూరియా ఎక్కుగా వాడడం వల్ల భూమి సహజత్వాన్ని కోల్పోతుందని ఆమె సూచించారు. శాస్త్రవేత్తలు శ్రీధర్ మాట్లాడుతూ రైతులు దేశాన్ని రక్షించాలని, మట్టి పరీక్షలు నిర్వహించి ఏ పంటకు ఏ ఎరువులు వేయాలో వ్యవసాయ అధికారుల ద్వారా తగు సూచనలు పాటించాలని ఆయన అన్నారు. శాస్త్రవేత్త శంకర్ మాట్లాడుతూ భూమిలోని మట్టిని 16 రకాలుగా పరీక్షలు నిర్వహిస్తామని, పరీక్ష నిర్వహించిన అనంతరం వచ్చే ఫలితాలను రైతులు తెలుసుకొని వ్యవసాయం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ జగదీష్ రెడ్డి, కురుమూర్తి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, ఉద్యానశాఖ అధికారులు జయసుధ, విజయ్, ఎంపీటీసీ, సర్పంచులు, సింగిల్‌విండో చైర్మెన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


### రైతు సమస్యలు పరిష్కరించాలంటూ

## జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

**మక్తల్,డిసెంబరు 05 ప్రభాతవార్త :** రైతాంగానికి తక్షణమే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని,అర్హులైన గిరిజనులకు పోడుభూముల పట్టాలు అందజేయాలని, ధరణి పోర్టల్ రద్దుకోసం నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కారు.ధరణి పోర్టల్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి భరోసా నిచ్చేందుకు, ఎన్నికల్లో హామీఇచ్చిన విధంగా టిఆర్ఎస్ పార్టీ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ తక్షణమే చేయాలని, పోడుభూములపై గిరిజనులు, ఆదివాసులకు హక్కులు కల్పించి భూపట్టాలు అందజేయాలని టిపిసిసి పిలుపు మేరకు నారాయణపేట జిల్లాకేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, ధరణి, రైతు సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాను ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి (మాజీ) కె. నాగరాజుగౌడ్, మద్దూరు జడ్పీటిసి రఘుపతిరెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షుడు సదాశివరెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలిపారు. అర్హులైన గిరిజన, ఆదివాసి రైతాంగానికి పోడు భూములపై భూ యాజమాన్య హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు



వినతి పత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి...

**అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. వివిధ సమస్యలపై 46 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. భూ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండలాల రెవెన్యూ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ నరసింగరావు, సీపీఓ భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## రూ.2లక్షల నిధులతో సీసీ బెడ్ నిర్మాణం ఏర్పాటు

**వెల్దండ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో గిరిజన సంఘం మండల అధ్యక్షులు రాత్లావత్ పంతులానా యక్ రూ. 2లక్షల నిధులతో సోమవారం సీసీ బెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా గిరిజన అధ్యక్షులు పంతులానాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అందరి సమన్వయంతో అందరి సలహాలు, సూచనల మేరకు పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్‌నాయక్, రమేష్‌నాయక్, జయరాం నాయక్, వెంకట్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రాహుల్, కీమ్యా, హన్మంతు, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## వచ్చే ఎన్నికల్లో బిజేపి విజయదుందుభి మోగిస్తుంది

**- బిజేపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి ధీమ**

**- దేవరకద్రలో బిజేపి మండల కార్యవర్గ సమావేశం**

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంలో బిజేపి విజయదుందుభి మోగిస్తుందని బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి ధీమా వ్యక్తపరిచారు. దేవరకద్రలో సోమవారం బిజేపి పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పార్టీ గెలుపుకోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బూతులు వారిగా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో కాస్త కృషి చేస్తే విజయం తప్పక మనకే వరిస్తుందన్నా రు. పార్టీ పటిష్టానికి బూత్‌కమిటీలే బలమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నంబిరాజు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,యజ్ఞభూపాల్‌రెడ్డి,మండల అధ్యక్షుడు కొండ అంజన్‌కుమార్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరేష్‌చారి,ఎర్నాగి రాజు,శ్రీశైలంచారి, మహేందర్‌గౌడ్,.ఇతేందర్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలలో ఘనంగా హనుమద్ వ్రతం

**మల్దకల్, డిసెంబరు 05 ప్రభాతవార్త :** శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులతో సందడి నెలకొంది. సోమవారం స్వయంభూ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమద్ వ్రతాన్ని అర్చకులు రమేష్, మధుసూదనాచారి, రవి, దేరేంద్రదాస్ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో హనుమాన్ వ్రతాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి తోరా పూజను నిర్వహించారు. అనంతరం దేవాలయంలో బలిహరణం, సాయంత్రం హనుమాన్ వాహనంపై ఉత్సవ విగ్రహాలను బోడి ప్రభలో ఊరేగించనున్నారు. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అరవిందరావు, చంద్రశేఖరరావు, చక్రధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:సర్పంచ్ కృష్ణ

**కోయిల్‌కొండ,డిసెంబరు 05 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కోయిల్‌కొండ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి. కృష్ణ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని రైతువేదిక దగ్గర ప్రపంచ మృత్తక నేలదినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాలు ఏ పంటలకు అనుకూలంగా ఉంటాయో మండల వ్యవసాయశాఖ అధికారుల చేత మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. భూమి సారవంతాన్ని బట్టి అనుకూలమైన పంటలు వేసుకుని అధిక దిగుబడులు పొందాలన్నారు. రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించి రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. యాసంగి పంటలపై వ్యవసాయశాఖ అధికారుల సూచనలను తీసుకుని పంటసాగు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాంపాల్,కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా, ఆచార్యపూర్ సర్పంచ్ టి.రాము, ఇబ్రహీంనగర్ సర్పంచ్ రాములు, రైతు కో ఆర్డినేటర్లు గువ్వ కురుమయ్య, టి.రమేష్, ఆశన్న,సంజీవ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి


**ఎంపిపి బిక్యనాయక్**


**పదర,డిసెంబరు 05 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని ఎంపిపి బిక్యనాయక్ పేర్కొన్నారు. ఆశాడే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపిపి బిక్యనాయక్, జడ్పీటిసి రాంబాబు నాయక్ సోమవారంనాడు ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 50 మందికి యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధి కోసం అనేక సదుపాయాలు, సౌకర్యాలను కల్పిస్తున్నాయని, కార్పోరేట్ ప్రైవేట్ రంగాలకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలు పని చేస్తున్నాయని వారన్నారు. కెసిఆర్ కిట్టు, ప్రతి గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేసి దాంట్లో పౌష్టికాహారాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఆశావర్కర్ల పనితీరుపై వారు కొనియాడారు. అనంతరం దవాఖాన సిబ్బంది త్రాగునీరు సమస్య ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే నీటి సమస్యను లేకుండా చేస్తామని వారు హామీ ఇచ్చారు. అదే దవాఖానలో ప్రసవం జరిగిన మహిళకు కెసిఆర్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో డా. గౌతం, ఎంపిటిసిలు సునిత శ్రీను,ఎల్లమ్మ, శ్రీను,వైద్య సిబ్బంది బిక్కులల్, మల్లయ్య, కృష్ణ, చంద్రకళ, గ్రామస్తులు నారయ్య, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ వ్రతం

**కోయిల్‌కొండ,డిసెంబరు 05 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఆది ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఆలయ ధర్మకరన డి. రాఘవేంద్రరావు ఎంతో భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతాన్ని నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజాది కార్యక్రమాలు నిర్వహించి హనుమత్ వ్రతాన్ని గావించారు. భక్తులు హనుమత్ వ్రతాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.





# చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

**- ధ్వజారోహణం పూజతో ఉత్సవాలకు శ్రీకారం**

**- అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు**

**- సాంప్రదాయరీతిలో పూజలు**





ధ్వజారోహణం పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాలు సోమవారం అంగరంగా వైభవంగా ప్రారంభమ య్యాయి. అందులో భాగంగానే స్వామి వారి సన్నిధిలో ధ్వజారో హణం పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్తానం ముందున్న ధ్వజస్థంభం వద్ద ఈ పూజా కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించి ఉత్స వాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పంచామృతాభిషేకం,అలంకరణ,పవమానహోమం,హంసవాహనసేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు. దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తులు తమ ఇలవేల్పుదైవంగా కొలుస్తారు. అంతటి విశిష్టత గల స్వామి వారి బ్రహ్మోత్స వాలు ఈ నెల 10వ తేది వరకు జరుగనున్నాయి. ఉత్స వాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్స వాన్ని ఈ నెల 8న అర్ధరాత్రి దాటిన తరువాత నిర్వహించనున్నారు.

**-నేడు శ్రీనివాసకళ్యాణం..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాల భాగంగా స్వామి వారి సన్నిధిలో ఉత్స వాల రెండవరోజు మంగళవారం శ్రీనివాసకళ్యాణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే స్వామి వారి సన్నిధిలో పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించనున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత..

**- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీఠ వేస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య భద్రతను అందిస్తుందని, ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఆయన కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సీహెచ్.కృష్ణకు మంజూరైన రూ.17వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును హన్మనాయక్, వస్పుల జంగయ్యలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ పేదల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధానిలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, సర్పంచ్ లలితా జ్యోతయ్య, గోపాల్‌నాయక్‌లు 9వ తేదీన ప్రారంభించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవన ప్రారంభోత్స వానికి విచ్చేయాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రిక అందించారు.



గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేస్తున్న జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, సర్పంచ్

# నేల, నీటి సంరక్షణతో సమాజాభివృద్ధి...

**- ప్రపంచమృతిక నేల దినోత్సవం**

**వెల్దండ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** ప్రకృతి ప్రసాదించిన సహజవనరుల్లో నేల అతి ముఖ్యమైనది. సమస్త జీవరాశులు, మానవలి మనుగడ ఈ నేలపైననే ఆధారపడి ఉంది. భూమి సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగు పండుతాయని వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేధిక భవన్‌లో ప్రపంచ మృతిక నేల దినోత్స వాన్ని వ్యవసాయాధికారి మంజుల, గ్రామ రైతు కన్వీనర్ తాటికొండ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్స రం డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా నేలల దినోత్స వాన్ని నిర్వహించుకోవడం శుభపరిణామని, నేల, నీటి సంరక్షణ చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడితే మానవాళి ఆరోగ్యంతో పాటు నేల, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. రసాయన ఎరువులు వాడితే భావి తరాలకు సారవంతమైన నేలలను అందించలేమని, మానవాళి మనుగడనే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్‌గౌడ్, గణేష్, రైతు సభ్యులు గోపిసింగ్, ఆనంద్, కిషన్‌రావు, సుధాకర్‌రెడ్డి, రంగయ్య, మల్లయ్య, దేవేందర్, శేఖర్, గజిని శ్రీను, జావిద్‌తో పాటు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యెన్నం భూపతిరెడ్డి

# రైతుల ప్రపంచ మృత్తిక దినోత్సవం

**మల్దకల్,డిసెంబరు 05 ప్రభాతవార్త :** మల్దకల్ మండలంలోని రైతుల ప్రపంచ మృత్తిక దినోత్స వం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్స న్ సరిత మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు అవలంబిస్తున్న పద్దతుల వలన భూసారం క్షీణించిపోతుంది. రైతులకు భూసార పరిరక్షణ కోసం అవలంబించాల్సి న పద్దతులు, ఎరువుల వాడకం, పచ్చిరొటన ఎరువులసాగు, పంట మార్పిడి, అంతర పంటలు, అవసరాన్ని బట్టి పురుగు, తెగుళ్ల మందులను వాడటం, పంట అవశేషాల నిర్వహణ, సరైన మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు గురించి అదేవిధంగా సేంద్రీయ, జీవన ఎరువుల వాడకం వలన భూమి భౌతిక, రసాయనిక స్వభావాలు మెరుగుపడతాయి. నెలలోని సారాన్ని పెంచి సూక్ష్మపోషక లోపాలు నివారించబడి అన్ని పోషకాల మధ్య నేలలోని సమతుల్యత ఏర్పరచి ఉత్పాదకతను పెంపొందిస్తాయి. నేల గుల్లబారి, నీటిని నిలుపుకునే శక్తి పెరిగి వేర్లకు నీరు, గాలి బాగా అందుతాయి. నేలలోని సూక్ష్మ జీవులు త్వరితంగా వృద్ధిచెంది భూసారాన్ని పెంచుతాయి. అదేవిదంగా ఎంపిపి రాజారెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువులు వాడటం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడడమే కాక రసాయనిక ఎరువుల వాడకాన్ని 20 నుంచి 25 శాతం వరకు తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఆర్ఎస్ఎస్ రైతు మండల కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్, ఎఈఓ రాహుల్ పైలట్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత

# ఆశా కార్యకర్తలపై పనిభారం తగ్గించాలి...

**-సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జీ.అశోక్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** ఆశా వర్కర్లపై ప్రభుత్వం, అధికారులు విపరీతమైన పనిభారాన్ని మోపుతున్నారని, అనేక సర్వేల పేరుతో విచ్చల విడిగా పనులు చేయించుకుంటున్నారని, పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జీ.అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్ద ముద్దనూర్ పీహెచ్‌సీలోని హెచ్‌ఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసి కంటి వెలుగు, ఇతర సర్వేల పేరుతో ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరీ చేయించుకుం టున్నారని, ఎటువంటి సర్వే నిర్వహించిన వేతనాలు మాత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలతో 32 రకాల రిజిస్ట్రర్లు వ్రాయిస్తున్నారని, వాటికి సంబంధించిన స్టేషనరి, ఇతర ఖర్చులు మాత్రం ఇవ్వడం లేదని ఆయన వాపోయారు. అధికారుల వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15,16వ తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకురాలు వరలక్ష్మి జయమ్మ, అలివేల, రజిత, శివలీల,భాగ్యమ్మ, భారతి తదితరులు ఉన్నారు.



హెచ్‌ఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త :** దేవరకద్రలో సోమవారం ఓ బాధితుడి కుటుం బానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి రూ. లక్ష ఎల్‌ఓసిని అందజేశారు. స్థానికుడైన వంశి హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. దీంతో బాధితుడు వంశీకి మంజూరైన ఎల్‌ఓసిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులకు మండల నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాంత్ యాదవ్, దేవరకద్ర పిఎసిఎస్ ఛైర్మన్ దోకూర్ నరేందర్‌రెడ్డి, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి, మెడికల్ షాప్ రాము, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాషా, శంకర్, బండ హన్మిరెడ్డి, ఆశన్న, బాల్‌రాజ్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితుడి కుటుంబానికి ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

## మట్టికుండ కూలర్‌ను టీ.హాబ్ 2.0లో ప్రదర్శించేందుకు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి భాగం...



నూతన టెక్నాలజీ ఆవిష్కరణలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకుంటూ కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేలా నిర్వహించే కార్యక్రమంలో జిల్లా విద్యార్థి పాల్గొనడం అభినందనీయమన్నారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్స వం రోజు జిల్లా కేంద్రంలో ప్రదర్శించిన సందర్భంగా ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లతో పాటు జిల్లా ఎస్పీ విద్యార్థి గణేష్‌ను అభినందించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థి సిద్ధార్థ్ రెడ్డిని అభినందించిన ఐక్యత చైర్మన్

**వెల్దండ,డిసెంబర్05,ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సిద్ధార్థ రెడ్డి పటాన్‌చెరులోని మహేశ్వర మెడికల్ కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎంఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌మెంబర్ వరప్రసాద్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి,మండలానికి పేరు తీసుకొని రావాలన్నారు.విద్యార్థి విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 230 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2359 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1909 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## టీవీహెచ్‌వీ ఆశా యూనియన్ కమిటీ ఎన్నిక

**వెల్దండ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** తెలంగాణ వాలంటరీ హెల్త్ వర్కర్స్ ఆశా యూనియన్ మండల నూతన కమిటీని సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షురాలుగా కొట్ర గ్రామానికి చెందిన మంగమ్మ,ప్రధానకార్యదర్శిగా యాదమ్మ,ఉపాధ్యక్షురాలుగా పద్మ, సహాయకార్యదర్శిగా వెన్నెల,కోశాధికారిగా స్వప్నలతోపాటు మరో 9మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనకమిటీ అధ్యక్షురాలు మంగమ్మ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై మెడికల్ అధికారి విప్లకు వినతిపత్రం అందించారు.



## 7న దేవరకద్రలో అయ్యప్పస్వామి పడిపూజ

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఈ నెల 7న స్థానిక కొత్తబస్టాండు సమీపంలోని మణికంఠ ట్రెడర్స్ షాప్ వద్ద అయ్యప్పస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బల్సుపల్లి శంకర్ తెలిపారు. స్థానిక గురుస్వామి కొవ్వూరు కరణంరాజుస్వామి ఆధ్వర ంలో ఈ పూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు హరికృష్ణకన్నెస్వామి సమక్షంలో ఈ పూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయ్యప్పస్వాముల పడిపూజ అనంతరం భిక్ష(అన్నసంతర్పణ) కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కావున ఈ కార్యక్రమానికి అయ్యప్పభక్తులతో పాటు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని బల్సుపల్లి శంకర్ కోరారు.



## కాంగ్రెస్ నిరసనలో జియంఆర్

**దేవరకద్ర,డిసెంబరు 05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో సోమవారం జరిగిన కాంగ్రెస్ నిరసనలో దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి(జియంఆర్) పాల్గొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అధ్వ ర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మధుసూధన్‌రెడ్డి ప్రసంగించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అనంతరం నిర్వహించిన ర్యాలిలో పెద్దఎత్తున మధుసూధన్‌రెడ్డి నినాదాలిచ్చారు.



## సాగు రైతుకే పోడు భూములపై హక్కు...

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉన్న రైతుల పేరిట ఉన్న భూమి ఆన్‌లైన్ కనిపించకపోవడం వల్ల ఆ భూమి మా పేరిట కల్పించాలని కార్యాలయాల చుట్టు తిరిగి అధికారులకు మొర పెట్టుకున్న ఏండ్లు గడిచిన కూడా రైతుల భూ సమస్యల పరిష్కారం కాకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్న విషయం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. రైతు సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.. కార్యక్రమంలో నాయకులు ఏనుగు జంగారెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, అభిలాష్‌రావు, అర్థం రవి, రోహిణి, కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, పాండుగౌడ్, బండి సుదర్శన్, మహమూద్, నరేష్, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

# పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చు

◆ వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు ◆ ఎస్ఐ, కానిస్టేబుల్, అభ్యర్థుల పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచితశిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా ఈనెల 8వ తేదిన ప్రారంభం కానున్నా శరీధారుధ్య పరీక్షల ప్రక్రియ కొరకు ప్రిలిమినరి పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల కొరకు రెండు నెలల నుండి జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాలతో జిల్లా కేంద్రంలోని కొత్త ఎస్పీ ఆఫీసు కార్యాలయం నందు నూత నంగా తయారు చేయబడిన క్రీడా మైదానంలో ఉచితంగా శారీరక సామర్థ్య శిక్షణను సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ఉచిత శిక్షన శిబిరాన్ని స్వయంగా సందర్శించారు. ప్రతి రోజు సుమారుగా 350మంది అభ్య ర్థులకు పోలీసు శాఖలో నిపుణులైన శిక్షకులతో ఉచితంగా శిక్షనను అందించడం జరుగుతుంది.అనంతరం శిభిరాన్ని సోమవారం హాజరై అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చునని సూచించారు. జిల్లా పోలీసు శాఖ తరుపున అందిస్తున్న ఈ ఉచిత శిక్షణా శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు అభ్యర్థి కూడా పోలీస్ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ధృడనిశ్చయంతో, సంకల్పంతో కష్టపడి సాధనచేస్తే విజయం మీ ముందుకు వస్తుందని అన్నారు. ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయడంలో ఖాకీ యూనిఫామ్ ధరించి విధులు నిర్వర్తించే పోలీసులకే దక్కే గౌరవం మరే ఇతరశాఖలో దక్కదని అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థుల శిక్షన కొరకు నూతనంగా క్రీడా మైదానాన్ని తయారు చేసివారి శిక్షణకు సంబందించి ఎప్పటి కప్పుడు సలహాలు సూచనలు, ట్రైనింగ్ అందిస్తున్న పీఆర్ఓ రాజగౌడ్, గౌడ్ పాష లను, అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. అనంతరం శిక్షణ పొందు తున్న కొంతమంది అభ్యర్థులు మాట్లా డుతూ పోలీసు శాఖ ద్వారా ఉచితంగా ఈ శిక్షణను అందిస్తున్నందుకు జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, ఎస్ఐ జలెంధర్ రెడ్డి, ఐటీ కోర్ ఎస్ఐ వేణు డీసీఆర్బీ ఎస్ఐ రాము, రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ వినోద్, సురేందర్ బాబు, రాజాగౌడ్, కానిస్టేబుల్ గౌస్ పాష, పోలీసు శిక్షణ అభ్యర్థులు, పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం

**ఇటిక్యాల,డిసెంబరు 5 ప్రభాతవార్త:** రైతులు తమ పొలాల్లో సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా పంటలు పండించుకుంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడవచ్చని గ్రామాల వ్యవసాయ అధికారులు భరత్‌సింహ, మౌనిక గ్రామ రైతులకు వివరించారు. సోమవారం ప్రపంచ మృత్తి (నేల) దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో విద్యార్థులచే ఏఈఓ భరతసింహ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. తిమ్మాపురం గ్రామంలో ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యాలయంలో సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్ నరసింహ, మౌనిక రైతులతో మాట్లాడుతూ నేల మానవునికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప సంపదని, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పుడమితల్లిని పరీక్షించి, నేల ఉత్పాదక శక్తిని పెంపొందించే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. మన పూర్వీకులు సేంద్రీయ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ సారాన్ని పెంపొందించి మన తరాలకు అందించారని సమాజంలో ఆర్థిక, సామాజిక మార్పుల వల్ల రైతుల పశు పోషణ సేంద్రీయ వ్యర్థాల సమీకరణ తగ్గడంతో పూర్తిగా రసాయన ఎరువులు, కీటక నాశనులను వాడటం వల్ల నేలలో కాలుష్యం పెరిగిపోవడమే కాకుండా పంటసాగులో ఖర్చులు పెరిగి నికర ఆదాయం తగ్గిపోతుందన్నారు. కాబట్టి మనం కూడా భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూసారాన్ని అందించడమే లక్ష్యంగా, మన నేలలో సేంద్రీ య కార్బనం తక్కువగా ఉండటం వల్ల రసాయన ఉత్పాదకాల వాడకం తగ్గించి నేలలో సేంద్రీయం పెంపొందించడానికి పచ్చిరొట్ట ఎరువులు (జీలుగ, జనుము, పిల్లిపెసర) లాంటి ఎరువులు వాడాలన్నారు. అలాగే రైతులు ప్రధాన మంత్రి కిసాన్ సమాన్ నిధి రైతులకు అందని రూ. 2 వేల కోసం ఈకెవైసి చేయని లబ్దిదారుల వివరాలు వివరించి త్వరగా ఈకెవైసి చేయించుకోవాలని రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేశ్వరి, శివుడు, గ్రామ రైతులు శివన్ననాయుడు, సాహికబజారన్న, నేష సీతారాముడు, వసంత్‌కుమార్‌రెడ్డి,రాఘవేందర్, బలరాముడు పాల్గొన్నారు.



చాగాపురంలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం జరుపుకున్న రైతులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి

**ఊర్కొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** పేదలకు భరోసానిస్తూ, ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక చేయూతనిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి అని, ఆయన సేవలను వెల కట్టలేనివని రాచాలపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ తక్షణ సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా... సత్యనారాయణరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎంత మంది నాయకులు ఉన్న తనదైన శైలిలో ప్రజల్లో మమేకమవుతూ ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ భరోసానిస్తున్న ఏకైక వ్యక్తి డీఎన్ఆర్ అని ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్‌రెడ్డి, మధు, రవి, హరీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వంగూరు, డిసెంబర్5, ప్రభాతవార్త:** వంగూరు మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గేటు సమీపంలో అచ్చంపేట మండలం పులిజాల గ్రామానికి చెందిన ఆవుల కృష్ణయ్యయాదవ్ ద్విచక్రవాహనంపై శుభకార్యానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణయ్యయాదవ్ తీవ్రంగా గాయపడ్డాడు. కృష్ణయ్య యాదవ్‌ను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచమృతిక నేల దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ తనూజరాజ్

**వంగూరు, డిసెంబర్5, ప్రభాతవార్త:** భూమి సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగు పండుతాయని మండల ఏఓ తనూజరాజ్ పేర్కొన్నారు. సోమవారం వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేధిక భవనంలో ప్రపంచ మృతిక నేల దినోత్సవాన్ని వ్యవసాయాధికారి తనూజరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్, రైతు సంఘం నాయకులు హరినాథ్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు లాలుయాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ తనూజ రాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరండిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా నేలల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం శుభపరిణామని,నేల,నీటి సంరక్షణ చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంత గానో ఉపయోగపడుతాయన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడితే మానవాళి ఆరోగ్యంతో పాటు నేల, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** బైక్ ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి గాయాలయిన సంఘటన సోమవారం రాత్రి కొత్త కోట మండలంలో చోటు చేసుకుంది.ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం మండలంలోని విలియం కొండతాండ వద్ద గద్వాల జిల్లా బసవచర్ల నుండి శేఖర్ అనే యువ కుడు కనిమెట్ట గ్రామానికి వస్తుండగా కొత్తకోట పట్టణానికి చెందిన నజీర్ అనే యువకుడు రాంగ్ రూట్‌లో వచ్చి ఢీ కొట్టడంతో శేఖర్ (27) అక్కడి కక్కడే మృతిచెందగానజీర్‌కు తీవ్ర గాయాలయనట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# ప్రభుత్వ కళాశాల విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

**-టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి**

**కల్వకుర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకొని ముందుకు సాగాలని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆహ్వానం మేరకు సోమవారం టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు మౌళిక వసతులను కల్పించడానికి సహకరించాలని కోరాడంతో తక్షణమే రూ.25వేల నగదును విరాళంగా గోళి శ్రీనివాస్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లేష్, అధ్యాపక బృందం గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుమన్, రాములు ఉన్నారు.


విరాళం అందజేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

# ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలి

**కల్వకుర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన శివస్వాములు 41 రోజులు మొక్కవొని దీక్షతో పూజలు నిర్వహించి సోమవారం పట్టణంలోని కైలాసం గుట్ట వద్ద దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలునిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గం ద్వారా ప్రతి ఒక్కరికి చెడు అలవాట్లు దూరమై మానసిక ప్రశాంతత లభిస్తుం దన్నారు. అదే విధంగా ఆలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ తరుపున సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం శివస్వాములు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శివస్వాములు మల్లేష్, రమేష్, కొండల్, శివ, శ్రీశైలం,అనిల్, ప్రసాద్, సన్నీ, కృష్ణ, మధు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


## ముదిరాజ్‌లతో ఎమ్మెల్యే సమావేశం


ముదిరాజ్‌లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, డిసెంబర్5,ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలం కొండనాగుల గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘం తో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి మత్స్యకారులకు చేపలు పట్టే వలలను, వాహనాలను అందించి వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముదిరాజ్ కులస్థుల కోరిక మేర కు వారి కులదైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కావాల్సిన నిధులు అందే విధంగా, సామాజిక వర్గంలో తలెత్తిన సమస్యలను మా దృష్టికి తీసు కొస్తే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, రానున్న రోజుల్లో ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సం ఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**అచ్చంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** బల్మూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆంజనేయస్వామి భక్తులు ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆంజనేయస్వామి భక్తులు నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దైవమార్గంలో వెళ్లి సమాజంలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలను ప్రతి ఒక్కరు నిర్మూలించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి భక్తులు తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న స్వాములు

## ఏకాభిప్రాయంతో మండల గిరిజన కమిటీ ఎన్నిక


ప్రమాణ స్వీకారం చేస్తున్న మండల గిరిజన కమిటీ

**వెల్దండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో సోమవారం ఏకాభిప్రాయంతో మండల గిరిజన నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా పోచమ్మగడ్డ తాండకు చెందిన రాత్లావత్ పంతులానాయక్, తుంకిబండతాండకు చెందిన పాండునాయక్, గానుగట్టుతాండకు చెందిన లోక్యనాయక్‌లు ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ నూతన కమిటీచే ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. అనంతరం గిరిజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పంతులనాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జైపాల్‌నాయక్,గోపాల్‌నాయక్, రమేష్‌నాయక్, లాలునాయక్,హరికిషన్‌నాయక్,అరుణ్‌నాయక్, భాస్కర్, రవిందర్, లోక్య,తిరుపతి,వెంకట్‌నాయక్,గన్యనాయక్, కీమ్యానాయక్, రాజు నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అచ్చంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అచ్చంపేట మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన నవీన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి టీడీపీ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లేష్, ఆంజనేయులు, అల్లాజీ, సత్యనారాయణ, బాల్యనాయక్, బాబు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వంగూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్యకు మంజూరైన రూ.42వేలు, నూకం జానుకు రూ.52వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మందా రాజేందర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారిన పడి చికిత్స పొందిన అభాగ్యులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ నిధితో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో లబ్ధిదారులకు చెక్కులను అందించడం శుభసూచికమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మ, జగన్, ధర్మారెడ్డి, సాయిరెడ్డి, మల్లేష్, నిరంజన్, రామస్వామి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికట్ల గ్రామానికి చెందిన ఎన్.భాగ్యమ్మకు మంజూరైన రూ.46వేలు, ఎన్.అనితకు మంజూరైన రూ.44వేలు, బాలగౌడ్‌కు మంజూరైన రూ.20వేలు, కే.అరుణకు మంజూరైన రూ.19వేలు,పంజుగుల గ్రామానికి చెందిన వి.అమృతకు మంజూరైన రూ.18వేల చెక్కులను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## దేవాలయ గర్భాలయ ముఖ ద్వారానికి 25కిలోల వెండి కవచం బహుకరణ


చెక్కును అందజేస్తున్న దృశ్యం

**అచ్చంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** నల్లమల్లలో ప్రసిద్ధిగాంచిన ఉమ మహేశ్వర దేవాలయ గర్భ గుడి ముఖ ద్వారానికి సుమారు రూ.18 లక్షలతో విలువలతో కూడిన 25కిలోల వెండి కవచాన్ని భక్తులు ఏర్పాటు చేసేందుకు ఆలయ చైర్మన్ సుధాకర్‌కు చెక్కును అందించారు. ఈ సందర్భంగా అచ్చంపేట గ్రామానికి చెందిన సిద్ధంశెట్టి కర్ణస్వామి వరలక్ష్మి, జడ్చర్ల గ్రామానికి చెందిన జూలూరి నారాయణ వరలక్ష్మి, శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్ జూలూరి శ్రీనివాసులు సరిత, రుషిక, సంతోష్‌కుమార్, జూలూరి నవీన్‌కుమార్, వీణలు స్వామి వారిని దర్శించుకొని గర్భ గుడి ముఖ ద్వారానికి వెండి కవచాన్ని ఏర్పాటు చేయాలని ఆలయ చైర్మన్ సుధాకర్‌కు రూ.18లక్షల చెక్కును అందించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత సతీష్ మాదిగ


ఆవుల కృష్ణయ్యయాదవ్ అంతిమయాత్రలో బీజేపీ నేత సతీష్ మాదిగ

**అచ్చంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం పులిజాల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల కృష్ణయ్యయాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న అచ్చంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు సతీష్ మాదిగ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుడి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్యయాదవ్ రోడ్డు ప్రమాదంలో ఆకాల మృతి చెందడం బీజేపీ పార్టీకి తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఆయన కుటుంబానికి బీజేపీ పార్టీ ఎళ్ళవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు సతీష్ ముదిరాజ , నడింపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, యువ నాయకులు అచల్‌రెడ్డి ఉన్నారు.

## అనారోగ్యంతో కనిమెట్ట మాజీ సర్పంచ్ మృతి

**కొత్తకోట,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధి లోని కనిమెట్ట గ్రామ మాజీ సర్పంచ్ మంద తిరుపతయ్య అనా రోగ్యం తో ఆదివారం రాత్రి మృతి చెందాడు.విషయం తెలు సుకున్న మాజీ వైస్ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు రూ.10వేల ఆర్థిక సహా యాన్ని అందజేశారు.ఎంపీపీ వెంట పరమేష్, కోటేశ్వర్ రెడ్డి, సురేష్ యాదవ్,మందబాబు, నాగేశ్వర్‌రెడ్డి,బాలయ్య,రవి, పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో మెరిసిన అప్పారెడ్డిపల్లి ఆణిముత్యం

**ఖిల్లాగణపురం,డిసెంబర్ 05 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ జీఎంసీ బాలయోగి స్టేడియంలో సోమవారం జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీ ల్లో జల్లాఘణపురం మండలం అప్పారెడ్డిపల్లి పాఠశాలకు చెందిన సాయి రుత్విక్ ద్వితీయ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారని పాఠశాల ఉపాధ్యా యులు తెలిపారు. సాయి రుత్విక్ 50మీ.సబ్ జూనియర్ రన్నింగ్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి, స్టాండింగ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ అసోసి యేషన్ వారు విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని, మెడల్ ను బహుకరించారని అన్నారు. విద్యార్థి కనబరిచిన ప్రతిభను అప్పారెడ్డిపల్లి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ప్రశంసిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రైతులను దగ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజన్న



అమరచింతలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కౌన్సిల్ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**అమరచింత,డిసెంబర్5 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడం, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి,గిరిజన భూములను రాష్ట్ర ప్రభుత్వం స్థానం చేసుకోవడానికి సిద్దమవుతుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దగ చేస్తున్నాయని అచల భారత రైతు కూలీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కె.రాజన్న అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని సీపీఐ(ఎమ్ఎల్) ప్రజా పంధా కార్యాలయంలో అచల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కూలీ సంఘం గత 44 సంవత్సరాలుగా రాష్ట్రంలో రైతుకూలీల సమస్యలపై ఉద్యమాలు చేస్తుందని భవిష్యత్ కార్యచరణ కొరకు ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు 14నుండి జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.రాజు, సామేలు, కురుమన్న, దేవన్న, శ్రీను,మన్నెం, భక్తరాజు, పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



పీడీఎస్‌యు రాష్ట్ర సభలను పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**అమరచింత,డిసెంబర్5 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈనెల 7,8వ తేదీల్లో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభల పోస్టర్స్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణతారలు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల ప్రసాద్‌ల వారసత్వంతో పీడీఎస్‌యు విద్యార్థి సంఘం 1972నుండి ఇప్పటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమిస్తూనే ఉన్నదని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈనెల 7వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు భారీ విద్యార్థి ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని అన్నారు. 8వ తేదీ బాగ్ లింగంపల్లి వీఎస్టీ హాల్లో ప్రతినిధుల సభ ఉంటుందని అన్నారు. ఈ మహాసభలకు హేతువాద సంఘం జాతీయ కార్యదర్శి నరేంద్ర నాయక్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి నోట రంగారావు, ముఖ్యవక్తులుగా పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుఎస్.నాగేశ్వరరావు, బోయిన్‌పల్లి రాము తదితరులు వక్తలుగా ప్రసంగిస్తారు. రాష్ట్రం నలుమూలలనుండి పీడీఎస్‌యు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ప్రగతిశీల మేధావులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పీడీఎస్‌యు మహాసభలకు సంపూర్ణ సంఘీభావం తెలియజేయాలని కోరుతున్నామని అన్నారు. మత సామరస్యానికి లౌకికత్వానికి, మానవత్వానికి నిలయమైన హైదరాబాద్‌లో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభల విద్యార్థి ప్రదర్శన భారీ బహిరంగసభ, ప్రతినిధుల సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు హన్మేష్, శివరాం, శరత్, ఉపేంద్ర, వెంకటేష్, నరేందర్, రేవతి, స్వాతి, సుహాసిని, షణ్ముకి, లత, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## ఆశలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

### ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కాశాధికారి జె.భాగ్య



డా.పరిమళకు వినతిపత్రం అందిస్తున్న ఆశ వర్కర్లు

**కొత్తకోట,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఆశవర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల ప్రకారం నెలకు రూ.26వేల వేతనాన్ని ఇవ్వాలని ఆశ వర్కార్స్ యూనియన్ వనపర్తి కోశాధికారి జె.భాగ్య డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట లోని ప్రాథమిక ఆసుపత్రి దగ్గర ఆశ కార్యకర్తలు సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డా.పరిమళకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 జనవరి నుండి జరిగే కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వాలని జిల్లా ఆసుపత్రిలో ఆశలకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో ఆశలు నిర్వహించిన లెప్రసీ, కంటి వెలుగు పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మంజుల, పుష్ప, రజిత, సంతోష, గీత, స్వాతి, ఆకంచన, రేణుక, లక్ష్మీ, వెంకటేశ్వరమ్మ, చంద్రకళ, సుజాత, చిట్టెమ్మ, పత్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**కొత్తకోట,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో శ్రీ కలియుగ వైకుంఠ హరిహర అయ్యప్ప క్షేత్రం లో అయ్యప్ప మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ గుంతమల్లేష్ తెలిపారు. గురుస్వామి గోపిస్వామి ఆధ్వర్యంలో ఈ మహాపడి పూజ నిర్వహిస్తారని, ఉదయం 8గంటలకు స్వామి వారికి అభిషేకాలు, 12.30 భోజన వితరణ, సాయంత్రం 6గంటలకు మహాపడి పూజ నిర్వహిస్తున్న ఆయన తెలిపారు.

## ఘనంగా మండేలా వర్ధంతి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 05 ప్రభాతవార్త:** మహాత్ముడు మండేలా దక్షిణాఫ్రికా జాతిపిత మండేలా నల్లసూర్యుడు మండేలా నోబెల్ శాంతిదూత మండేలా, భారతరత్న మండేలా ప్రపంచ స్ఫూర్తిప్రదాత మండేలా అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాస్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మన కాలపు మహాత్ముడు నోబెల్ బహుమతి గ్రహీత నెల్సన్ మండేలా 9వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో శతాబ్దాలుగా కొనసాగిన జాతి వివక్షకు ఉద్యమించిన నెల్సన్ మండేలా జాత్యహంకార శ్వేతజాతి ప్రభుత్వం పాటిస్తున్న వివక్షను నిరసిస్తూ ఉద్యమించి నల్లజాతికి విముక్తి కలిగించిన ఉద్యమ వీరుడు నెల్సన్ మండేలా ప్రజలను విముక్తి చేయడం కోసం పోరాడిన ప్రపంచంలోని అతికొద్ది మంది ప్రముఖులలో ఆయన మొదటివాడు అహింసా మార్గం ఆపోరు నడిపిన మహాత్మాగాంధీ, నిమ్న కులాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ బహుజన కులాల ప్రజలకు నిమ్న జాతులకు విద్యను అందించాలనే స్కల్పంతో విద్యావిధానం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో దక్షిణాఫ్రికాలో నల్లజాతి హక్కుల కోసం పోరాటం చేసి ప్రపంచాన్ని కదిలించిన పోరాటయోధుడు నెల్సన్ మండేలా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, బుడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సిరిగిరి మణ్యం, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, కవి గాయకుడు విభూది ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కార వేదిక దిశ

### నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటి చైర్మన్ పి. రాములు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రాములు, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 5 ప్రభాతవార్త:** మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు మరింత సమర్థవంతంగా కృషి చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటి చైర్మన్ పి. రాములు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటి సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, వ్యవసాయం, మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి కృషి యోజన పథకం, గ్రామీణ స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి సడక్ యోజన, జాతీయ ఆరోగ్య మిషన్‌తో పాటు ఇతర పథకాల అమలు తీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు సక్రమంగా అమలు జరిగేలా దిశా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరులో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలు విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా కొనసాగాలని ఆయన సూచించారు. భారతదేశంలో అన్ని వనరులు,అడవులు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన సూచించారు. జిల్లా అధికారులు జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు





హాజరైన ప్రజాప్రతినిధులు

వెళ్లేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే, వాటి పరిష్కార వేదికయే దిశ సమావేశమని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరై స్థానికంగా ఉండే సమస్యలను పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు విధానంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకంపై విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజల లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, నరసింహులు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బిజెపిదే అధికారం

### బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: అచ్చంపేట బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి శ్రీకాంత్ బీమా

**లింగాల,డిసెంబరు 5 ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని అచ్చంపేట బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి శ్రీకాంత్ బీమా అన్నారు. సోమవారం మండలంలోని లింగాల, అవుసలికుంట, శాయిన్‌పేట, కోమటికుంట, సూరాపూర్, అప్పాయిపల్లి, కొత్తకుంటపల్లి తదితర గ్రామాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఅచ్చంపేట బిజెపి నాయకులు శ్రీకాంత బీమా మాట్లాడుతూ లింగాల మండల కేంద్రంలోని భాజ పాకు మంచి పట్టుఉందని, కార్యకర్తలు గ్రామస్థాయిలో విస్తృతంగా భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గ్రామాలలో ప్రజల్లో చర్చించి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిధులు కావని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని పార్టీ నాయకులు ప్రజాసంక్షేమాన్ని విస్మరించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో పార్టీ బలోపేతానికి



మాట్లాడుతున్న బిజెపి అచ్చంపేట నియోజకవర్గం ఇంఛార్జి శ్రీకాంత్ బీమా

బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ మాదిగ,నరేందర్‌రావు, రేణయ్య,మంగ్యానాయక్, మండల నాయకులు సలేశ్వరం,మహేశ్వరం, హరితేజగౌడ్, శ్రీనివాసులు, విష్ణు, నవీన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా

### ప్రతి సంక్షేమ పథకాలను గడప గడపకు చేర్చడమే లక్ష్యం : జడ్పీ చైర్‌పర్సన్ సరిత

**మల్దకల్,డిసెంబరు5 ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి వై. రాజారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్‌పర్సన్ సరిత హాజరై మాట్లాడుతూ మల్దకల్ మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు జిల్లా జడ్పీ నిధులను మంజూరు చేస్తానని అన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాలకు అభివృద్ధి పరంగా ఎలాంటి అవసరం వచ్చినా తప్పకుండా నా దృష్టికి తీసుకువచ్చినట్లయితే జిల్లాలోని ప్రతి ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు. అధికారులు కూడా ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం ఏర్పరచుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అధికారులు ప్రజలకు పూర్తి అవగాహనతో జవాబు దారిగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజాశ్రేయస్సుకై నిత్యం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. సమావేశంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు శేషంపల్లి గ్రామ సర్పంచ్ ప్రతాప్, నేతోనిపల్లి తండా సర్పంచ్ తాన్యనాయక్, కుర్థిరావుల చెరువు సర్పంచ్ జయమ్మ, తాటికుంట గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, పెద్దొడ్డి ఎంపిటిసి రాజు, దాసరిపల్లి గ్రామ సర్పంచ్ భరత్‌రెడ్డి, వారి గ్రామాలలో ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత

సమస్యలను విన్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత స్పందిస్తూ తొందరలోనే మీ సమస్యలను నెరవేరుస్తానని చెప్పారు. సమావేశంలో ఎడిఎం సంగీతలక్ష్మి దేవి, వైస్ ఎంపిపి వీరన్న, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపిడిఓ జి. కృష్ణయ్య, వ్యవసాయ విస్తరణాధికారి రాజశేఖర్, సిడిపిఓ కమలదేవి, ఎపిఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,ఎపిఎం సాంబశివ,ఎంఈఓ కొండారెడ్డి, అదేవిధంగా మండల ప్రధాన ఆయా శాఖల అధికారులతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ వెంటనే చేపట్టాలి

### మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్,డిసెంబర్5 ప్రభాతవార్త:** రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ అమలు కాలేదని ఆయన మండిపడ్డారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని రైతుల భూములు తగాదాలు ఉన్నవని ఆ భూములను బీ కేటగిరిలో పెట్టి ఇంతవరకు వాటిని కొత్త పాస్ పుస్తకంలో ఎక్కించుకోలేదు పోడు భూములకు పట్టాలిస్తానని నేటికి పట్టాలు ఇవ్వలేదు కౌలు రైతులకు ఎలాంటి సహాయం లేదు పంట నష్టం మాటనే లేదని ఆయన ఎద్దేవ చేశారు. రైతులను నట్టేట ముంచేసే క్రమంలో ధరణి పోర్టల్ రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు ద్వారా జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతుల సమస్యలు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తుల్లో మరిన్ని ధర్నాలు నిరసలు కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి హెచ్చరించారు. అనంతరం



నిరసన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు చిన్నారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, శ్రీరంగాపురం జడ్పీటీసీ సభ్యులు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, ఓబీసీ జిల్లాఅధ్యక్షులు కోట్లరవి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు కమ్మర్ మియా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సహదేవ యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వాల్యా నాయక్, కౌన్సిలర్ బ్రహ్మం, ఉమ్మల రాములు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ త్రినాధ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని యువకుడు మృతి

**అయిజ,డిసెంబరు5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామంలో యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొల్ల చిన్న నరసింహులు కుమారుడైన గొల్ల పరమేష్ (20) అనే యువకుడు ఆదివారం పలు శుభకార్యాల నిమిత్తం వెళ్లి సోమవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో తనసొంత ఇంటికి తిరిగి వచ్చి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు శుభ కార్యం నిమిత్తం అయిజ పట్టణంలో ఉండడంతో ఎవరూ లేని సమయం చూసుకుని ఘటనకు పాల్పడి ఉండవచ్చని అన్నారు. దీనిపై మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి యాదవ జాతికి క్షమాపణ చెప్పాలి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మోడ్చల్ జిల్లా చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కులం పేరుతో దూషించడం తగదని అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బొంతు శ్రీదేవి కి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అచల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చవ్వ మోహన్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. గత నెల 28వ తేదీన చర్లపల్లి డివిజన్ లో రజకు లకు నిర్మించిన దోబీగాట్ ను ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేప్రోటోకాల్ పాటించకుండా కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను ఆహ్వానించకుండా ప్రారంభించడంపై ఎలా ప్రారంభిస్తారని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను నిలదీయగా గొల్ల ఎక్కిరిది బీసీ ముండా నేను తలుచుకుంటే రూ.10వేలు ఇస్తే నిన్ను చంపేస్తారని అగ్రకుల అహంకారంతో దూషించడంతో పాటు యాదవ జాతి బిడ్డగా బీసీ మహిళా ప్రజాప్రతినిధిని అవమానిస్తూ మాట్లాడిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక పోలీసులు వెంటనే సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని హైదరాబాద్ నగరంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యదవ జాతి తలుచుకుంటే ఒక్క రెడ్డి కూడా ఎమ్మెల్యే కాలేదని బయట తిరగలేరని వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఖండించిన వారిలో వనపర్తి పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు ఏరాఉప్పల చిన్నయ్య యాదవ్,జిల్లా యాదవ సంఘం ఉద్యోగ నాయకులు నిరంజన్ యాదవ్,యాదవ సంఘంజిల్లా సలహాదారు ఆవుల శ్రీను యాదవ్, జంగిడి రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.



అఖిల భారత యాదవ మహా జిల్లా అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్

## ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి



**మక్తల్,డిసెంబరు 5 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం అన్ని పిహెచ్‌సి, మెడికల్ ఆఫీసర్లకు మెమెరాండాలు ఇవ్వాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ని పిఎస్‌సిలో మెడికల్ ఆఫీసర్‌కు ఆశ యూనియన్ ఆధ్వర్యంలో మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ గౌరవాధ్యక్షులు జి. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 6 నుండి నిర్వహించే లెప్రసీ సర్వేకు ప్రభుత్వం అదనంగా డబ్బులు చెల్లించాలని, జనవరి 18 నుండి నిర్వహించే కంటివెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలని, గతంలో ఆశాలు నిర్వహించిన లెప్రసీ కంటి వెలుగు పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, టిబి స్ఫూటమి డబ్బాలను ఆశలతో మోయించే పనిని రద్దు చేయాలని,ఆశలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఈలోపు, ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం రూ.10 వేలు ఇవ్వాలని, 21జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, ఆశాఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఆశాలకుపిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, ఆశాలకు జాబ్‌చార్ట్ విడుదలచేయాలని,పనిభారంతగ్గించాలనిఈ సందర్భంగా డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో సిఐటియుజిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్, ఆశ యూనియన్ నాయకులు ఇందిరమ్మ, యశోద, అనిత, సుజాత, అనురాధ,గోవిందమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మక్తల్,డిసెంబరు 05 ప్రభాతవార్త :** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరికల్ టౌన్‌లో పోలీసులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్సై ఎల్లప్ప మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి, డ్రగ్స్, మద్యం, ధూమపానం మొదలైన వాటికి యువత ఆకర్షితులై వాటికి బానిసలు కావడం జరుగుతుంది. వాటిని సేవించిన అనంతరం అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుంది. చాలామంది డబ్బులేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది. అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని అందువల్ల ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని,తక్కువ ధరకే ఆన్‌లైన్‌లో వస్తువులు దొరుకుతున్నాయనిచాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్‌లైన్ రుణయాప్స్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండి తోటివారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100కు డయల్ చేసి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజలు,పోలీసులు పాల్గొన్నారు.